
మధుబాబు
టైమ్ బాంబ్

# టైమ్ బాంబ్

మధుబాబు

Kinige

TIME BOMB

By :
MADHUBABU

Edition:
2011

Publishers :
MADHU PRIYA PUBLICATIONS
Machavaram, Vijayawada - 520 004.
Ph : 0866 - 2431969

This book is digitized and brought to you by KINIGE

© Author

© Madhu Baabu

This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

# టైమ్ బాంబ్

అసలే ఆదివారం అమావాస్య. ఆ పైన అష్టమి తిథి కూడ కలిసిన సాయంకాల సమయం. తను బయలుదేరిన ముహూర్తం మంచిదో, కాదోనని తీవ్రంగా ఆలోచిస్తూ అడుగులు ముందుకు వేస్తున్నాడా యువకుడు.

ఆ రోజు తారాపూర్‌లో పెద్ద సంత జరుగుతోంది. సంత రోజున ఆ ఏరియాలో దొరకని వస్తువంటూ ఉండదని ఆ చుట్టుపక్కల అందరూ చెప్పుకుంటారు.

సంత జరుగుతున్న ప్రదేశం నుంచి రణగొణధ్వనితో కూడిన సంత గోల చెవులు గింగిర్లు ఎత్తేలా వినవస్తోంది. తనకు కావలసిన మనిషి కోసం ఎదురుపడుతున్న ప్రతిమనిషినీ పరికిస్తూ ముందుకు నెమ్మదిగా కదులుతున్నాడా యువకుడు.

మాసిన పైజామా జుబ్బా, చేతిలో గుడ్డల సంచి, భుజాన తుండుగుడ్డ, పాదాలకు అరిగిపోయిన హవాయి, చెప్పులతో చూడ్డానికి ఎవడో దిక్కుమొక్కులేని పల్లెటూరి బైతులా వున్నాడా యువకుడు.

సంతలో పర్చేజ్ చేసిన మూటలు, గంపల్ని ఎత్తుకుని ఆడ మగ అనేకమంది బస్టాండ్‌వైపు నడిచిపోతూ దారిలో ఎదురవుతున్నారు. బస్టాండ్‌లో జునాగడ్ వెళ్ళే బస్సులు రెండు రెడీగా వున్నాయి. అవి మిస్సయితే పదిహేను కిలోమీటర్ల దూరం నడిచిపోవటం తప్ప మరో మార్గం లేదు. ఆ వూరికి రాత్రి సర్వీసులు లేవు.

తనకు కావలసిన వ్యక్తి దొరకాలని గుర్తున్న దేవుళ్ళందరికి మనసులోనే దండాలు పెట్టుకుంటూ మరికాస్త దూరం ముందుకు పోయాడా యువకుడు.

అతడి ప్రార్ధనలు ఏ దేవుడు విన్నాడో, అతడి దండాలను ఏ దేవుళ్ళు స్వీకరించారోగాని మరికొంచెం ముందుకెళ్ళగానే ఎదురయ్యాడు ఆ పెద్ద మనిషి.

ఉత్తినే రావటం లేదతను. అరవైదాటిన వయసులో కూడ తలమీద ఒకటి, భుజంమీద ఒకటి, చేతిలో ఒకటి బరువయిన నాలుగు మూటల్ని అతికష్టంమీద మోసుకుంటూ వస్తున్నాడు.

అతడ్ని చూడగానే యువకుడి ముఖం వికసించింది. పెదవుల మీద చిరునవ్వు పులుముకోబోతూ చివరిక్షణంలో ఆగిపోయాడు.

రామ్‌దులారి అదో టైపు మనిషి. తను నవ్వడు, ఎదుటివాళ్ళ నవ్వుని చూస్తే సహించలేడు.

ఆ వృద్ధుడి గురించి తను విన్న మాటల్ని గుర్తు చేసుకోడానికి ప్రయత్నిస్తూ వడివడిగా అతడ్ని సమీపించాడు.

“తాతా!... ఏమిటీ దారుణం? ఈ వయసులో ఇంతటి బరువు నువ్వు ఒక్కడివే కష్టపడి మోసుకురావాలా? ఇలా యివ్వు. ఆ మూటలు యిలా యివ్వు. నేను తీసుకొస్తాను” అంటూ ముందుగా చేతిలో మూటను అందుకోబోయాడు.

వెంటనే ఉగ్రుడైపోతూ మూటని వెనక్కి తీసుకుని ఉరిమి చూశాడు రామ్‌దులారి. ఆ యువకుడ్ని ఎగాదిగా చూసాడు.

“ఎవడ్రా?... ఎవడ్రా నువ్వు? సాయం చేసినట్టు నటించి నా మూటలను ఎత్తుకుపోవాలనా? నీలాంటి ఎదవల్ని చాలామందిని చూసాను. పో... నీ దారినపో” అంటూ గొంగళిపురుగును చూసినంత అసహ్యంగా చీదరించుకున్నాడు.

అయినా అవతలికి పోలేదు ఆ యువకుడు. పైగా మరింతగా చిరునవ్వులు చిందిస్తూ అతడ్ని చూసాడు.

“నీ పంచన పడుండాలని వచ్చినవాడ్ని. ఎక్కడికి పోగలను తాతా. అమ్మ చెప్పినట్టే నీలో ఇప్పటికీ ఏ మార్పూ లేదు. ప్రతివాళ్ళను అనుమానించటం నీకు బాగా అలవాటటగా?” అన్నాడు.

“ఎవరు? ఎవరా మాట చెప్పింది?”

“ఇంకెవరు తాతా. నీ కూతురు శీతల్.”

శీతల్ పేరు వినగానే వృద్ధుడి ముఖం వివర్ణమైంది. వెంటనే చేతిలో మూటలు కిందపెట్టి నమ్మలేనట్టు ఎగాదిగా చూసాడు.

“నా కూతురు పేరు నీకెలా తెలుసు? ఎవర్నువ్వు?” కఠినంగా అడిగాడు.

“ఇంకా అర్థం కాలేదూ? నీ మనవడ్ని తాతా. శీతల్ నా తల్లి. నా తండ్రి యూసఫ్. బొంబాయి నుంచి నిన్ను వెతుక్కుంటూ వచ్చాను” ఉత్సాహంగా తన వివరాలు ఏకరువు పెట్టాడు ఆ యువకుడు.

“నమ్మను. నువ్వు చెప్పింది నమ్మటానికి నేను సిద్ధంగా లేను. పాతికేళ్ళ క్రితం కులంగాని వాడితో లేచిపోయిన నా కూతురు అప్పుడే

చచ్చిపోయిందనుకున్నాను. తగదునమ్మాని ఇప్పుడు నువ్వు వచ్చి మనవడ్ని అంటే అక్కున చేర్చుకుంటాననుకున్నావా... పోరా. ఎక్కడి వచ్చావో అక్కడికి పో” అంటూ వెళ్ళిపోవడానికి తిరిగి మూటలు అందుకున్నాడు.

“అమ్మా బాబు లేని అనాధని. నిన్నే నమ్ముకుని ఇంతదూరం వచ్చాను. పొమ్మంటే ఎక్కడికి పోగలను?... నాకు చావు తప్ప మరో దారి లేదు” అంటూ తల వంచుకుని కన్నీళ్ళు పెట్టుకున్నాడు ఆ యువకుడు.

అందుకున్న మూటల్ని తిరిగి వదిలేసి వినకూడని మాట విన్నట్టు కళ్ళు విశాలం చేసి మరీ చూసాడు రామ్‌దులారి. అంతే కాదు. తల మీద, భుజంమీద వున్న మూటల్ని కూడ కిందకు దించి తుండుగుడ్డ దులిపి ముఖం తుడుచుకున్నాడు.

“ఏమిట్రా... అమ్మా బాబులేని అనాధవా!” కంగారును అణచుకుంటూ అడిగాడు.

అవునన్నట్టు తలూపాడు ఆ యువకుడు.

“బొంబాయి ఫిష్‌యార్డులో ముతాకూలీగా పనిచేస్తున్న డాడీ అయిదేళ్ళ క్రితం ఆక్సిడెంట్‌లో పోయాడు. ఆ బెంగతోనే అమ్మ మంచం పట్టింది. మూడు మాసాలక్రితం విషజ్వరంతో పోయింది. చనిపోయేముందు నన్ను దగ్గరకు పిలిచి నీ గురించి చెప్పింది. నిన్ను చూడాలన్న ఆశ తీరకుండానే చనిపోయినందుకు కుమిలి కుమిలి ఏడ్చింది. అరే లల్లూ... మనకంటూ యిక్కడ ఎవరూ లేరు. నువ్వు చూస్తే అమయకుడివి. నువ్వు జునాఘడ్ వెళ్ళిపో. పాట్నా దగ్గరలోని పల్లెటూరు

అది. అక్కడ మా నాన్న రామ్‌దులారి వుంటాడు. కొట్టినా తిట్టినా నువ్వు తాతయ్య దగ్గరే పడుండు. నీ బతుకు తెరువుకి ఆయనే ఏదో ఒక ఏర్పాటు చేస్తాడు. జునాఘడ్‌లో పరిస్థితులు బాగాలేవని విన్నాను. కొత్తవాళ్ళని గ్రామంలోకి రానివ్వటంలేదట. నువ్వు ఆ పక్కనే వున్న తారాపూర్ సంతకు వెళ్ళు. తాతయ్య సంతకు వస్తాడు.

ఆయన్ని కలుసుకుని ఒక్కటీ వదలకుండా చెప్పు'' అంటూ చెప్పి కన్ను మూసింది. బొంబాయిలో బతకలేక చివరికి యిదో యిలా వచ్చి నీ ముందు నిలబడ్డాను. ఇంక నీ ఇష్టం'' అంటూ జరిగింది బాధపడుతూ వివరించాడు.

ఆ మాటలు వింటున్న రామ్‌దులారి కళ్ళలో నీళ్ళు నిలిచాయి. బాధగా ఆ యువకుడ్ని చూసాడు. శరీరంలో శక్తి లేనట్టు ఆ మూటలమీదే కూచుండిపోయి కూతుర్ని తలుచుకుని కుమిలిపోయాడు.

చేతులు కట్టుకుని శిరస్సు వంచుకుని ధ్వజస్థంభంలా ఆ వృద్ధుడి ముందు అలాగే నిలబడున్నాడు ఆ యువకుడు.

కాస్సేపటికి దుఃఖం నుంచి తేరుకుని కళ్ళు తుడుచుకుంటూ ఆ యువకుడ్ని చూసి– ''ఏమిట్రా? నీ పేరేమిటి అన్నావ్?'' అనడిగాడు.

''నా పేరు లల్లూ అంటారు తాతయ్యా'' చెప్పాడు ఆ యువకుడు.

''లల్లూ ఏమిట్రా?''

''ఇది నా ముద్దుపేరు తాతయ్యా.''

''అసలు పేరేమిటి?''

**End of Preview.**

**Rest of the book can be read @**

[http://kinige.com/kbook.php?id=2247](http://kinige.com/kbook.php?id=2247)

* * *

**Read other books of Madhu Baabu @**

[http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20](http://kinige.com/kbrowse.php?via=author&name=Madhu+babu&id=20)